# గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖచే అమలుచేయబడుతున్న ముఖ్యమైన పథకాలు / కార్యక్రమాలు

# The major schemes/programme of the Ministry of Tribal Affairs

**రాజ్యాంగంలోని అధికరణ 275 ( 1 ) కింద మంజూరు కాబడిన ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ సహాయకాలు మరియు నిధులు SPECIAL CENTRAL ASSISTANCE & GRANTS UNDER ARTICLE 275(1) OF THE CONSTITUTION**

గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజన ఉప ప్రణాళిక ద్వారా కృషి చేస్తున్న రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలకు తన వంతు సహాయంగా కేంద్ర పభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తున్నది. ఈ ధన ప్రోత్సాహకాలుగా ప్రధానంగా కుటుంబాల్లోని సభ్యులు ఆదాయం పొందే పథకాలుగా వ్యవసహాయం, ఉద్యానవనాలు (పండ్లతోటలు మరియు కూరగాయల తోటలు) పెంపకం, భూసారాన్ని భద్ర పర్చడం, మధ్య తరహా నీటి పారుదల, పాడి పశువుల పెంపకం, పెంపుడు జంతువుల పెంపకం (అనగా గొర్రెలు, మేకలు, పందులు మొదలైనవి), అడవులు, విద్య, సహకార రంగం, మత్యపరిశ్రమ, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలు మరియు కనీస అవసరాల పథకం కింద మంజూరు చేయబడతాయి.

అన్ని రాష్ట్రాలకు/ కేంద్ర పాలిత ప్రాంతాలకు గ్రాంట్లు ఇవ్వబడడానికి కారణం రాజ్యాంగంలోని 275 (1) అధికరణ లోని మొదటి నిబంధన కింద గిరిజన అభివృద్ధి కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టుల అవసరాలను తీర్చడానికి మరియు ఆ రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతాలలోని పరిపాలనలో మిగతా ప్రాంతాలతో సమానంగా గిరిజనులు నివసించే షెడ్యూల్డ్ ప్రాంతాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ఇవి ఇవ్వబడతాయి. గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలు (రెసిడెన్సిషియల్ పాఠశాలలు) ఏర్పాటు చేసేందుకు, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన గావించేందుకు ఈ నిధులలోని కొంత భాగాన్ని ఖర్చు చేస్తారు.

**అనాగరికులైన, ఆదీవాసులైన గిరిజన బృందాల/ గుంపుల జీవనాన్ని (పి టి జిల)ను అభివృద్ధి పరిచేందుకు పథకాలు SCHEME OF DEVELOPMENT OF PRIMITIVE TRIBAL GROUPS(PTGs)**

వ్యవసాయరంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించని ముందు రోజులను ఆధారంగా చేసుకొని దేశంలోని 17 రాష్ట్రాలలో మరియు ఒక కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్ మరియు నికోబార్ దీవులలో 75 గిరిజన కులాలను లేదా తెగలను ఏ అభివృద్ధి సాధించని జనాభా లేదా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని వారిగా గుర్తించి వారిని ఆదీవాసులైన, అనాగరికులైన గిరిజన గుంపులుగా వర్గీకరించారు. వీరిని (పి టి జిలు) అని పిలుస్తారు. వారికి అందుబాటులోకి తెచ్చేందుకు లేదా వారు పొందేందుకు ఈ పి టి జి లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర స్థాయిలో ఒక పథకాన్ని 1998 -99 వ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు. ఈ పథకం పరిస్థితులన బట్టి మార్పు చేసుకొనే రీతిలో ఉంటుంది. ఈ పథకం కింద గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, విద్య, ఆరోగ్యం, భూ పట్టాల పంపిణీ, భూములను అభివృద్ధి చేయడం, వ్యవసాయాభివృద్ధి, పశుగణాభివృద్ధి,

సామాజిక భద్రత, బీమా మొదలైన వాటికోసం వీరికి ఆర్థిక సహాయం అందిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాల పాలనా యంత్రాంగాలు నిర్వహించిన సర్వేల ఆధారంగా 11వ ప్రణాళికలో పి టి జిల కోసం దీర్ఘ కాలిక ప్రయోజనాలు కల్పించేందుకు ఒక సమగ్ర భద్రత మరియు అభివృద్ధి ప్రణాళికలు 2007-2008వ సంవత్సరంలో రూపొందించారు. ఈ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్వచ్ఛంద సంస్థల మధ్య అనుసంధానం ఏర్పరచి ఆచరణలోకి తెస్తారు.

**గిరిజన పరిశోధనా సంస్థలు TRIBAL RESEARCH INSTITUTES**

పద్నాలుగు (14) గిరిజన పరిశోధనా సంస్థలను వరుసగా ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలు నెలకొల్పాయి. ఈ సంస్థలు అయా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రణాళికలు తయారు చేసేందుకు అవసరమైన వివరాలను పరిశోధన, అంచనాలు, అధ్యయనాలను అందిస్తాయి. వివరాల సేకరణ, సంప్రదాయకమైన న్యాయాన్ని క్రోఢీకరించడం, మరియు దానిపై శిక్షణ నిర్వహించడం, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని సంస్థలు గిరిజనుల యొక్క హస్త కళలపై మ్యూజియములు నెలకొల్పి వారి కళా సృష్టిని ప్రజలకు తెలియపరుస్తాయి.

**ఎస్ .టి బాలికల / బాలుర వసతి గృహాలు GIRLS / BOYS HOSTELS FOR STs**

విద్యనభ్యసించే గిరిజన బాలికలు చదువుకుంటూ నివసించేందుకు వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో 3వ పంచ వర్ష ప్రణాళికలో ప్రభుత్వ బాలికల వసతి గృహ పథకం ప్రారంభించారు. అన్ని రాష్ట్రాలకు ఆ వసతి గృహాల నిర్మాణ వ్యయంలో 50 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం సహాయంగా అందిస్తుంది. ఇదే విధంగా కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ సహాయం 100 శాతంగాను అందిస్తుంది. రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో 29 బాలికల వసతి గృహాల నిర్మాణానికి, 1999 - 2000 వ సంవత్సరంలోనూ, 11 బాలికల వసతి గృహాల నిర్మాణానికి 2000 - 2001 వ సంవత్సరం లోనూ కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అలాగే 1989 - 90 వ సంవత్సరంలో బాలికల వసతి గృహాల నిర్మాణంలాగే బాలుర వసతి గృహాల సౌకర్యం కల్పించే పథకం ప్రారంభించారు. 2000 - 2001 వ సంవత్సరంలో 15 బాలుర వసతిగృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

**టీ ఎస్ పి ప్రాంతాల్లో ఆశ్రమ పాఠశాలల ఏర్పాటు ASHRAM SCHOOLS IN TSP AREA**

1990-91 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో ప్రారంభించబడిన ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల పాలనా యంత్రాంగాలకు, రాష్ట్రాలకయితే 50 శాతం మరియు కేంద్రపాలిత ప్రాంతాలకైతే 100 శాతం చొప్పున కేంద్ర ప్రభుత్వం ఆర్దిక సహాయం అంద చేయబడుతుంది. 1999 -2000 వ సంవత్సరంలో ఈ పథకం కింద 36 ఆశ్రమ పాఠశాలలకు భవనాల నిర్మాణానికి నిధులు విడుదల చేయబడ్డాయి.

**గిరిజన ప్రాంతాల్లో వృత్తి శిక్షణా కేంద్రాలు VOCATIONAL TRAINING CENTRES IN TRIBAL AREAS**

గిరిజన యువతలో దాగి ఉన్న వివిధ సంప్రదాయ మరియు అధునాతన కళలు, వృత్తుల్లో శక్తి

సామర్ధ్యాలను గుర్తించి వారిలో వాటిని అభివృద్ధి చేసేందుకు, అంతే కాక వారిలో విద్యార్హతలు, ప్రస్తుత ఆర్ధిక పరిస్థితుల ననుసరించి మరియు బజారులో ఆ కళలకు, వృత్తులకు వున్న గిరాకీలను గుర్తించి వారికి వాటిలో శిక్షణ నిచ్చి వారు తగిన ఉపాధి పొందేలాగ లేదా స్వయం ఉపాధి పొందేలాగ తయారు చేయడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకంలో, 100 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర ప్రభుత్వంనుంచి అందించబడతాయి. వాటిద్వారా ఈ పథకాన్ని అమలు చేసి లక్ష్య సాధన కోసం కృషి చేయబడుతుంది. ఆయితే ఈ పథకానికి కొన్ని ఆర్ధిక నిబంధనలున్నాయి. వీటిలో నిర్మాణానికయ్యే ఖర్చు మంజూరు చేయబడదు.

ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు నిధుల కోసమై తమ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపించవలసి వుంటుంది. " స్వచ్ఛంద సంస్థల కృషికి తోడ్పాటునందించే రాష్ట్ర కమిటి " ఒకటి రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి / కార్యదర్శి అధ్యక్షతన గిరిజన సంక్షేమం / అభివృద్ధి శాఖల ప్రతినిధులతో ఏర్పాటు చేయబడి, ఆ కమిటి ఇచ్చిన నివేదిక మేరకు రాష్ట్ర ప్రబుత్వం తన సిఫారసులను ఈ ప్రతిపాదనలకు జత చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. అయితే ఈ కమిటి సిఫారసులు ఆ దరఖాస్తు చేసుకున్న ఆర్ధిక సంవత్సరానికి మాత్రమే వర్తిస్తాయి. తర్వాత అవి చెల్లు బాటులో వుండవు.

**అతి తక్కువ అక్షరాస్యతగల జిల్లాలోని షెడ్యూల్డ్ గిరిజన బాలికలల్లో విద్యాభ్యాసాన్ని పటిష్టపర్చడం గురించి STRENGTHENING EDUCATION AMONG SCHEDULED TRIBE GIRLS IN LOW LITERACY DISTRICT**

మంత్రిత్వ శాఖ లింగ వివక్ష చూపకుండా ప్రవేశ పెట్టిన పథకం ఇది. సాధారణ స్త్రీల జనాభాలో మరియు గిరిజన స్త్రీలల్లో అక్షరాస్యత స్థాయి వ్యత్యాసాన్ని రుపుమాపేందుకు మరియు 100 శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో ప్రవేశ పెట్టిన పథకం ఇది.

గుర్తించిన జిల్లాల్లో లేదా బ్లాకుల్లో గిరిజన బాలికలను నమోదు చేసి, ముఖ్యంగా నక్సల్స్ ప్రభావం ఎక్కువగా వున్న ప్రాంతాలలో, అలాగే అనాగరికులైన ఆదీవాసులు బృందాలు లేదా గుంపులు నివసించే ప్రాంతాలలోని గిరిజన బాలికలను గుర్తించి అలాగే ప్రాధమిక, స్థాయిలోని పాఠశాల చదువు మానివేసిన వారిని గుర్తించి వారి విద్య కవసరమైన మరియు విద్యాభ్యాసం వల్ల వచ్చే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తారు.

సమాజిక మరియు దేశాభివృద్ధి వల్ల వచ్చే ప్రయోజనాలు గూర్చి, వాటి అవసరం గూర్చి గిరిజన బాలికలకు తెలియజెప్పి, వారు అర్ధికాభివృద్ధిలో పాలు పంచుకోవాల్సిన అవసరం గూర్చి అవగాహన కల్పించి వారిలో అక్షరాస్యత రేటును అభివృద్ధి పర్చడమే ఈ పథకం లక్ష్యం.

ఈ పథకం 12 రాష్ట్రాలలోని 54 జిల్లాలను గుర్తించింది. అలాగే 1 కేంద్ర పాలిత ప్రాంతాన్నికూడా గుర్తించింది. ఎక్కడయితే గిరిజన తెగల (ఎస్. టి) జనాభా 25 శాతం అంత కంటే ఎక్కువగా వుందో, మరియు అలాగే వారిలో ఆడవారి అక్షరాస్యత రేటు 35 శాతం కంటే తక్కువగాను లేదా దానిలో కొంతభాగం అయి వుందని 2001 జనాభా లెక్కలలో తేలింది. 2001 జనాభా లెక్కల ప్రకారం

పేర్కొనబడిన 54 జిల్లాలలోను పక్కన పెట్టి, ఇంకా అదనంగా ఒక జిల్లాలోని ఏ ఇతర బ్లాకులోనైనా గిరిజన తెగల జనాభా 25 శాతం అంత కంటే ఎక్కువ ఉండి, అందులో గిరిజన మహిళల అక్షరాస్యత రేటు 35 శాతం కంటే తక్కువ లేక అందులో కొంత భాగమే వుంటే వాటికి కూడా ఈ పథకం వర్తింపచేసి అమలు చేస్తారు. ఈ పథకమును (పీ టి జి) ప్రాంతాలకు కూడా వర్తింప చేస్తారు. అలాగే నక్సలిజం ప్రభావితం చేసే ప్రాంతాలకు ప్రాధాన్యత నిచ్చి అమలు చేస్తారు. ఈ పథకాన్ని ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ (ఎన్ జి వో) లకు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల్లోనే గుర్తింపబడిన స్వయం ప్రతిపత్తి గల సొసైటీల ద్వారా అమలు చేస్తారు.

సర్వ శిక్షాభియాన్ లేదా విద్యాశాఖ యొక్క ఇతర పథకాల కింద నిర్వహింపబడుతున్న పాఠశాలలతో పాటు వసతి గృహాలు నిర్వహించడం మరియు నడపడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం. ఎక్కడైతే అటువంటి పాఠశాలల సౌకర్యం అందుబాటులో లేదో అక్కడ ఈ పథకంలో సమగ్ర విద్యాభవన సముదాయాలు నెలకొల్పేందుకు నిబంధనలు పొందుపర్చబడ్డాయి. ఈ విద్యాభవన సముదాయంలో నివాసం మరియు పాఠశాల సౌకర్యం ఏర్పాటు చేస్తారు. ఈ పథకంలో నగదు ప్రోత్సాహకాలు అందించడం, ట్యూ షన్( ప్రత్యేక తరగతుల నిర్వహణ), మరియు గిరిజన బాలికలను ప్రోత్సహించేందుకు క్రమానుగతంగా ఇచ్చే అవార్డులు (ప్రశంసలు) నిబంధనలు రూపొందింపబడ్డాయి. కాని ఈ పథకంలో భవనాల నిర్మాణం ఖర్చు భరించే నిబంధనలు లేవు. ఈ పథకం కొన్ని నిర్ణీత ఆర్థిక ఆంక్షలు పేర్కొంది. ఈ పథకంలో జిల్లా విద్యా శాఖ తోడ్పాటు సంస్థ ఏర్పాటు చేయడం గురించి పేర్కొనబడింది (DESA), ఇది ఒక ప్రభుత్వేతర సంస్థ లేదా కొన్ని ప్రభుత్వేతర సంస్థల సమాఖ్య అయి వుండాలి. ఈ సంస్థ 100 శాతం విద్యార్థుల నమోదు, పాఠశాలలకు రావడం మధ్యలో మానివేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించడం, అనారోగ్యం కలుగ కుండా ముందుగా తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించడం, మరియు ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల పనితీరును పర్యవేక్షించడం మొదలైన పనులు చేస్తుంది.

ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల యొక్క ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపాలి., అయితే రాష్ట్ర ప్రభుత్వం చేసే ఈ సిఫారసులన్ని ఆ యా రాష్ట్ర ప్రభుత్వం యొక్క గిరిజన సంక్షేమం మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన కార్యదర్శి/ కార్యదర్శి అధ్యక్షతన మరియు ఆ యా రాష్ట్ర ప్రభుత్వం/ కేంద్ర పాలిత ప్రాంతం యొక్క అభివృద్ధి విభాగాల ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటయిన స్వచ్ఛంద కృషికి తోడ్పాటు అందించే రాష్ట్ర కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం రాష్ట్ర పభుత్వం సిఫారసు చేయాలని ఆదేశాలు వున్నాయి. ఆ రాష్ట్ర కమిటి చేసిన సిఫారసులు ఆ యొక్క ఆర్థిక సంవత్సరానికి మాత్రమే వర్తిస్తాయి.

**భారత గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య లిమిటెడ్. TRIBAL COOPERATIVE MARKETING DEVELOPMENT FEDERATION OF INDIA LIMITED**

గిరిజన కులాలు లేదా తెగలు పండించుచున్న చిన్న రకాల అటవీ ఉత్పత్తులు మరియు వారి అవసరాలకు

మించి పండించిన వ్యవసాయ పంటలను ప్రయివేట్ వ్యాపారులు మరియు మధ్య దళారులు మోసపూరి

తంగా వారి నుండి తక్కువ ధరకు కొని వారికి ఆర్ధికంగా నష్టం కలుగ చేయకుండా ఆ గిరిజన తెగల పంటలకు తగిన ధరను నిర్ణయించి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కలిగించే ప్రధాన ఉద్దేశంలో 1987 వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఒక గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య లిమిటెడ్ సంస్థను (TRIFED) ఏర్పాటు చేసింది. ఈ సమాఖ్య జాతీయ స్థాయి సహకార అధీకృత సంస్థ కాగా 1984 వ సంవత్సరంలో తెచ్చిన బహుళ రాష్ట్ర సహకార సొసైటిల చట్టం పరిధి కింద పని చేస్తుంది. ఈ ట్రైఫెడ్ సంస్థలో అధీకృత షేర్ క్యాపిటల్ మొత్తం 100 కోట్ల రూపాయలుకాగా అందులో పెయిడ్ అప్ క్యాపిటల్ 99.98 రూపాయలు. ఇందులో కేంద్రప్రభుత్వం యొక్క వాటా 99.75 కోట్లు కాగా మిగిలిన భాగం 0.23 కోట్లు షేర్ హోల్డర్ల భాగం కింద ఇవ్వబడినది.

**గిరిజన తెగలకు విద్యాబోధన లేదా శిక్షణ COACHING FOR SCHEDULED TRIBES**

పేద కుటంబాలు మరియు అన్ని విధాల వెనుక బడిన పరిసరాల కుటుంబాల నుంచి వచ్చిన గిరిజన విద్యార్ధులు, సామాజికంగా మరియు ఆర్ధికంగా ఉన్నతమైన కుటుంబాల పరిసరాల నుంచి వచ్చిన విద్యార్ధులతో పోటి పడడంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు మంచి అవకాశాలను ఈ గిరిజన విద్యార్ధులకు అందించేందుకు, వారి అభివృద్ధి స్థాయిని పెంచేందుకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెనుక బడివున్న గిరిజన విద్యార్ధులకు నాణ్యమైన విద్యాబోధన, శిక్షణ ఇచ్చే విద్యా సంస్థలను ఒక పథకం ద్వారా కల్పించి వారు పోటీ పరీక్షలలో ఉత్తిర్ణీత సాధించి ఉద్యోగాలు, వృత్తి విద్యా కోర్సులలో ప్రవేశించేందుకు సహకార మందిస్తోంది.

ఈ పథకం గిరిజన తెగల (ఎస్.టి) విద్యార్ధులకు వివిధ రకాల పోటీ పరీక్షలకు, ఉన్నత విద్యా బోధన, శిక్షణ ఉచితంగా పొందేందుకు ఆర్ధిక సహాయ, సహకారాలను అందిస్తుంది. అందులో సివిల్ సర్వీసులు, స్టేట్ సివిల్ సర్వీసులు, యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ సంస్థ నిర్వహించే ఇతర పరీక్షలు అయిన సి డి ఎస్, ఎ న్ డి ఏ మొదలైనవి / వృత్తి విద్యా కోర్సులు, అంటే వైద్య శాస్త్రం, ఇంజినీరింగ్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బ్యాంకుల రంగం, స్టాఫ్ సెలక్షన్ కమీషన్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, ఇన్సూరెన్స్ కంపెనీలు మొదలైనవి ఉన్నాయి. ఈ పథకంలోని ఆర్ధిక నిబంధనలు తిరిగి 2007-2008 వ సం//లో సవరింపబడినవి. శిక్షణా రుసుం, నెలవారీ సహాయక భృతి (స్టైఫెండ్) ఒక్కో గిరిజన విద్యార్ధికి ప్రతీనెలా 1000రూ//ల చొప్పున మరియు ఇతర ప్రాంతాలనుంచి వచ్చి శిక్షణ పొందుతున్న వారికి వసతి, బోజన సౌకర్యాల కోసం ప్రతీ గిరిజన విద్యార్ధికి ప్రతీనెలా అదనంగా మరో 2000 రూ//లు చొప్పున శిక్షణా కాలం మొత్తానికి ఈ పథకంలో చెల్లిస్తారు.

**గిరిజన తెగల సంక్షేమం కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు గ్రాంట్ల ద్వారా ఆర్ధిక సహాయం అందచేయడం గురించి. GRANT-IN-AID TO VOLUNTARY ORGANIZATIONS WORKING FOR WELFARE OF SCHEDULED TRIBES**

ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రాని గిరిజన ప్రాంతాలలో, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వారికి చేర్చడంలో వున్న దూరాన్ని భర్తీ చేసేందుకు ఈ పథకం ప్రవేశపెట్టడం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని చెప్పాల్సి వుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజన తెగలకు అందని రంగాల్లో విద్య, ఆరోగ్యం,

త్రాగునీరు, వ్యవసహాయం మరియు పండ్లు మరియు కూరగాయల తోటల ఉత్పత్తి, సామాజిక భద్రత మొదలైనవి ఉండగా, ఆ యా రంగాలను స్వచ్ఛంద సేవా సంస్థల కృషి ద్వారా లేదా ప్రభుత్వేతర స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అందించడానికి ఈ పథకం దోహదపడుతుంది. షెడ్యూల్డ్ తెగల సర్వతోముఖాభివృద్ధికి మరియు వారిలో సామాజిక మరియు ఆర్థికాభివృద్ధికి అనువైన పరిస్థితులను ఈ సంస్థల ద్వారా అందించేందుకు చేయూత నిస్తారు. అలాగే స్వచ్ఛంద సంస్థల కృషి ద్వారా మరే ఇతరమైన సృజనాత్మక కార్యాచరణ వలన గిరిజనుల జీవన పరిస్థితుల్లో ఉపాధి కల్పించి మెరుగు పర్చేందుకు , వారిలో సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి నేరుగా ప్రభావితం చేశేలా చూడాలి.

ఈ పథకం కింద 90 శాతం గ్రాంట్లు (నిధులు) మంత్రిత్వ శాఖ మంజూరు చేస్తుండగా, 10 శాతం ఖర్చును ప్రభుత్వేతర స్వచ్ఛంద సేవా సంస్థలు తాము స్వంతంగా సమకూర్చుకోవాల్సి వుంటుంది. అయితే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వమే 100 శాతం ఖర్చును భరిస్తుంది. ఈ పథకం ఏఏ ప్రాజెక్టులకు ఈ నిధులు మంజూరు చేయాలో ఒక జాబితా సిద్ధం చేసింది. అందులో ఆశ్రమ పాఠశాలలు (రెసిడెన్స్ స్కూళ్ళు), ఆశ్రమంలేని పాఠశాలలు, 10 లేక ఇంకా ఎక్కువ పడకలు గల ఆస్పత్రులు, సంచార ఆరోగ్య వైద్యశాలలు, కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు మొదలయినవి వున్నాయి. వీటన్నింటికి ఈ పథకం వర్తిస్తుంది. అయితే కొన్ని ఆర్థిక నిబంధనలు నిర్ణయించబడ్డాయి. అయితే ఈ పథకంలో నిర్మాణ ఖర్చులకు నిధులు మంజూరు చేయబడవు.

ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల యొక్క ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపాలి. అయితే రాష్ట్ర ప్రభుత్వం చేసే ఈ సిఫారసులన్ని ఆ యా రాష్ట్ర ప్రభుత్వం యొక్క గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన కార్యదర్శి/ కార్యదర్శి అధ్యక్షతన మరియు ఆ యా రాష్ట్ర ప్రభుత్వం/ కేంద్ర పాలిత ప్రాంతం యొక్క అభివృద్ధి విభాగాల ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటయిన స్వచ్ఛంద కృషికి తోడ్పాటు అందించే రాష్ట్ర కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం రాష్ట్ర పభుత్వం సిఫారసు చేయాలని ఆదేశాలు వున్నాయి. ఆ రాష్ట్ర కమిటి చేసిన సిఫారసులు ఆ యొక్క ఆర్థిక సంవత్సరానికి మాత్రమే వర్తిస్తాయి.

**1 (ఎ) షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు మెట్రిక్ అనంతర చదువులకు ఉపకారవేతనం మంజూరు చెయ్యడం గురించి**

**Post-Matric Scholarship for Scheduled Tribes Students**

మెట్రిక్ అర్హత పొందిన తరువాత, గుర్తింపు పొందిన సంస్థల్లో గుర్తించబడిన కోర్సులను చదువుకొనేందుకు షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సాహాయం అందించడమే ఈ పథకం ప్రవేశ పెట్టడంలో ముఖ్య ఉద్దేశం.

ఈ పథకం కింద వృత్తి విద్యా కోర్సులు మరియు వృత్తి విద్యలు కాని కోర్సులు, సాంకేతిక విద్యాకోర్సులు మరియు సాంకేతిక విద్యలు కాని కోర్సులు వివిధ స్థాయిల్లో చదువుకునేందుకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. అంతేకాక ఈ పథకంలో దూర విద్యా కోర్సులు, నిరంతర అధ్యయనం కోర్సులు, కరస్పాండెన్స్ కోర్సులు కూడా చదువుకోవుకోవచ్చు. ఈ పథకం కింద కేంద్రపాలిత ప్రాంతాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ పథకం అమలుకోసం వందశాతం అంతకంటే ఎక్కువశాతం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక

సహాయం అందిచబడుతుంది. ఐతే ఆయా ప్రభుత్వాలు తమ బాధ్యతగా (కమిటెడ్ లయబిలిటీ) ఆ పథకం అమలు చేస్తూ తమ బడ్జెట్ నిబంధనల్లో ఆ పథకం అమలుకు కేటాయింపులు జరపాల్సివుంటుంది. ఆయా ప్రభుత్వాలు గత సంవత్సరం ప్రణాళికలో కేటాయించిన కెటాయింపులు, ఈ పథకం అమలుకు చేసిన వ్యయంతో సమానంగా వుంటే ఆ పథకం రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేసినట్టే. దీనినే కమిటెడ్ లయబిలిటీ అంటారు. పదవ ప్రణాళికా కాలంలో గత సంవత్సరంలో చేసిన వ్యయం అంటే 2006-2007వ సంవత్సరంలో చేసిన వ్యయాన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు నిర్వర్తించవలసిన బాధ్యతగా (కమిటెడ్ లయబిలిటీ) గా నిర్ణయించారు. ఆ వ్యయాన్ని 11 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రతీ సంవత్సరం ఆయా ప్రభుత్వాలు భరిచవలసివుంటుంది. అయితే ఈశాన్య రాష్ట్రాలకు 1997-1998 వ సంవత్సరంలో ఖర్చుచేసిన వ్యయాన్నే నిర్వర్తించవలసిన బాధ్యతగా (కమిటెడ్ లయబిలిటీ) గా నిర్ణయించారు. ఈ పథకం 1944-1945 వ సంవత్సరం నుంచి అమలులో వుంది.

ప్రస్తుతం అమలులో వున్న ఈ ఉపకార వేతనంలో విద్యార్థి విద్యాభ్యాసంకోసం చేసే ఖర్చులు (అనగా గది అద్దె, భోజన సదుపాయాలు, అంధ విద్యార్థిలకు చదివి వినిపించే వాని ఖర్చులు, విద్యాధ్యయనం కోసం పర్యటించే స్థలాలకు ప్రయాణం ఖర్చులు, విద్యా సంస్థలలో విద్యార్థి ప్రవేశ సమయంలో చల్లించే వాపసు ఇవ్వబడని ఫీజుల చల్లింపులు కలిపి ఉంటాయి. అలాగే విద్యార్థి పరిశోధన పత్రాలు టైపింగ్/ ప్రింటింగ్ ఖర్చులు, కరస్పాండెన్స్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పుస్తకాల కొనుగోలు ఖర్చులుకూడా కలిపివుంటాయి. హాస్టలు వసతి పొందుతున్న విద్యార్థులకు నిర్వాహణ కోసం నెలకు 235 నుంచి 740 రూపాయల వరకూ, అలాగే వసతి అక్కరలేని విద్యార్థులకు నెలకు 140 నుంచి 330 రూపాయలు వాళ్ళు చదివే కోర్సులను బట్టి ఆర్థిక సాహాయం అందించబడుతుంది. ఈ పథకం కింద విద్యార్థిల తల్లిదండ్రులిద్దరికీ లేదా గార్డియన్లకు వచ్చే వార్షిక ఆదాయం 1,08,000 రూపాయల లోపుగా ఉండాలి. ఈ నిబంధన 1-4-2007 సంవత్సరం నుంచి అమలులోకి వచ్చింది. పారిశ్రామిక కార్మికులకు ఈ ఆదాయ నిబంధన వినియోగదారుల ధరల సూచిని అనుసరించి నిర్ణయించబడింది.

**1 (బి) గిరిజన విద్యార్థుల్లో ప్రతిభ గల వారిని ప్రోత్సహించి మరింత ప్రతిభా పాటవాలను పెంపొందించడం గురించి Upgradation of Merit of ST Students**

9 మరియు 12 వ తరగతులలో ప్రతిభ గల గిరిజన విద్యార్థులకు ప్రత్యేక మరియు వారి ప్రతిభను పెంపొందించేందుకు శిక్షణా తరగతులను నిర్వహించి వారి విద్యాభ్యున్నతికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. వారికి వివిధ పాఠ్యాంశాలలో విద్యను అభ్యసించేటప్పుడు ఎదురయ్యే ఇబ్బందులు లేదా వాటిని అర్థం చేసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులను ప్రత్యేక మరియు అవసరమైన శిక్షణ నిచ్చి వాటిని తొలగిస్తారు. అలాగే పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి వృత్తి విద్యాకోర్సులలో అనగా ఇంజినీరింగ్ మరియు వైద్య విద్యలో ప్రవేశించడానికి ఈ ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. ఈ పథకంలో 100 శాతం ఆర్థిక సాహాయాన్ని కేంద్రం రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అందచేస్తుంది. ప్రతి గిరిజన విద్యార్థికి ప్రతి సంవత్సరానికి 15,000 రూ//లు ఆర్థిక సాహాయాన్ని (గ్రాంట్లును) కేంద్రం

అందిస్తున్నందువల్ల రాష్ట్రాలలో మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో వాటిపై ఆర్థిక భారం పడకుండా ఉంటుంది. ఉపకార వేతనం మొత్తం విద్యార్థులకు అందించడమే కాక వారికున్న వైకల్యానికి కూడా అర్హులైన వారికి ఈ కింద పేర్కొనబడ్డ ఆర్థిక సహాయం ఈ పథకం కింద అందిస్తారు.

(ఎ) 9 నుండి 12 తరగతులు చదువుతున్న అంధ విద్యార్థులకు నెలకు 100 రూ//ల చొప్పున రీడర్ అలవెన్స్ (వారికి పుస్తకాలు చదివి వినిపించేందుకు) ఇస్తారు.

(బి) వసతి గృహం (హాస్ట్ ల్)లో నివసించని అంగవికలురైన విద్యార్థిలు పాఠశాలలకు చేరేందుకు ప్రతి ఒక్కరికి నెలకు 50 రూపాయల రవాణా ఎలవెన్సు ఇవ్వబడుతుంది. ఐతే ఈ సౌకర్యం వారు పాఠశాలకు దగ్గర ప్రాంతంలోనే నివసిస్తూ ఉన్నట్లైతేనే కల్పించబడుతుంది. ఈ వైకల్యాన్ని వికలాంగుల చట్టం ప్రకారం అంథత్వం, తక్కువ స్థాయిలో చూపు కలిగివుండడం, కుష్టు వ్యాధి వచ్చి నయం అయిన వారు వినికిడి జ్ఞానం లేనివారు (చెమిటివారు) మెదడు సరిగా పనిచేయనివారు (మూర్ఛ వ్యాధిగ్రస్థులు) బుద్ధిమాంధ్యం గలవారు మరియు మానసిక రుగ్మతుల గలవారు ఈ వైకల్యం కిందకి వస్తారు.

(సి) రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర పాలిత ప్రాంతం పాలనా యంత్రాంగం ఆధీనంలో నడపబడుతున్న ఏదైనా విద్యాసంస్థచే నడుపబడుతున్న వసతి గృహాలలో నివసిస్తూ తీవ్రమైన శారీరక అంగవైకల్యం కలిగివుండి మరొకరి సహాయం అవసరమైన పరిస్థితిలో వున్న ఆ వ్యక్తికి ఇష్టపూర్వకంగా తాను సహాయం అందించే హాస్టల్ కి చెందిన ఏ ఉద్యోగికైనా నెలకు 100 రూపాయలు ప్రత్యేక వేతనం ఇవ్వబడుతుంది.

(డి) తీవ్రంగా చూపు మందగించి వైకల్యంతో బాధపడుతూ హాస్టల్లో నివసించే విద్యార్థికి సహాయంగా తోడు వచ్చే వారికి నెలకు 50 రూపాయలు ఎస్కార్ట్ ఎలవెన్స్ ఇవ్వబడుతుంది.

(ఇ) 9 నుండి 12 వ తరగతి చదువుతున్న బుద్ధిమాంధ్యం కలిగిన లేక మానసిక రుగ్మతలు కలిగిన విద్యార్థిలకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించేందుకుగాను ప్రతి ఒక్క విద్యార్థికి నెలకు 100 రూపాయలు ఎలవన్స్ ఇవ్వబడుతుంది.

పైన చెప్పిన నిబంధనలన్నీ ఏ నుంచి ఈ వరకు కుష్టువ్యాధికి గురై తిరిగి నయమైన విద్యార్థులకు కూడా వర్తిస్తాయి.

**2 (ఎ) షెడ్యూల్డ్ తెగల(గిరిజన) బాలికలకు హాస్టల్ వసతి Girls' Hostels for Scheduled Tribes**

2001 వ సంవత్సరం జనాభా లెక్కల ప్రాతిపదికన సాధారణ స్త్రీల అక్షరాస్యత శాతం 54.28 ఉండగా అదే గిరిజన బాలికల అక్షరాస్యత రేటు 34.76% మాత్రమే వుంది. ఆ బాలికల్లో విద్యాభ్యాసాన్ని మరింత విస్తృత పరిచేందుకుగాను 3వ ప్రణాళికలో బాలికల హాస్టల్ ఏర్పాటు పథకాన్ని ఒక సాధనంగా ప్రవేశ పెట్టారు. ఈ పథకం కింద ఇప్పటికే గిరిజన బాలికలకోసం నిర్మాణమైవున్న హాస్టల్స్ భవనాలకు అదనపు భవనాలు నిర్మించడానికి అలాగే కొత్త హాస్టల్ భవనాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్నికూడా అందిస్తారు. ఈ పథకం కింద హాస్టల్ భవనాల నిర్మాణానికి అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50:50 నిష్పత్తిలో భరించుకుంటాయి. అదే కేంద్రపాలిత ప్రాంతాలకైతే ఆ భవనాల నిర్మాణానికయ్యే పూర్తి ఖర్చు కేంద్ర

ప్రభుత్వమే భరించుకుంటుంది. ఈ భవనాల నిర్మాణానికయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణాల విభాగం (పి.డబ్ల్యూడి) లోని షెడ్యూల్డ్ రేట్లు (నిర్ణీత ధరలు) అలాగే స్థానిక కేంద్ర ప్రభుత్వ నిర్మాణాల విభాగం (సి.పి.డబ్ల్యూడి) లోని షెడ్యూల్డ్ రేట్లు (నిర్ణీత ధరలు) ప్రకారం ఏది తక్కువైతే దాని ఆధారంగా భవన నిర్మాణాలను కొనసాగించాలి. ఈ హాస్టళ్ళ నిర్వహణ ఖర్చులు

రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనా యంత్రాంగం తమ బాధ్యతగా గుర్తించాలి. ఒక్కొక్క హాస్టల్లో 100 మంది బాలికల వరకు వసతి కల్పించాలి. ఈ హాస్టళ్ళు ప్రాథమిక మాధ్యమిక (సెకెండరీ) ప్రాథమికోన్నత, కళాశాల మరియు విశ్వవిద్యాలయాల్లోని గిరిజన బాలికలకోసం నిర్మించి కేటాయించాలి.

**2(బి) గిరిజన తెగల బాలుర కోసం వసతి గృహాల గురించి Boys' Hostel for Scheduled Tribes**

బాలికల వసతి గృహాల పథకం మాదిరిగానే అదే విధంగా గిరిజన బాలురకు వసతి గృహాల నిర్మాణ పథకానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాహాయం అందజేస్తుంది. ఈ పథకం యొక్క లక్ష్యాలు నిబంధనలు, విధానాలు కూడా బాలికల వసతి గృహాల పథకం మాదిరిగానే వర్తిస్తాయి. 1989-1990వ సంవత్సరం నుంచి ఈ పథకం అమలులో ఉంది. పదవ ప్రణాళికలో ఈ బాలుర వసతి గృహాల పథకాన్ని బాలికల వసతి గృహాల పథకంతో కలిపేసి ఒకే పథకంగా రూపొందించరు.

**3 రాజీవ్ గాంధీ జాతీయ పరిశోధక విద్యార్థి పథకం(ఆర్ జి ఎస్ ఎఫ్) RAJIV GANDHI NATIONAL FELLOWSHIP SCHEME (RGNF)** 2005-2006వ సంవత్సరంలో ఈ పథకం ప్రవేశ పెట్టబడింది. ఈ పథకం కింద గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్. ఫిల్ మరియు పీ.హెచ్.డీ వంటి ఉన్నత చదువులు కొనసాగించేందుకు పరిశోధక విద్యార్థి ఉపకారవేతనం (ఫెలోషిప్) అందించబడుతుంది. ఈ పరిశోధనా గడువుకాలం 5 ఏళ్ళుగా నిర్ణయించారు. ప్రతి సంవత్సరం ఎస్టీ విద్యార్థిలకు 667 ఫెలోషిప్ లను అందజేస్తారు. ఈ పథకాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరుపున విశ్వవిద్యాలయాల నిధుల మంజూరు సంస్థ (యు. జీ. సి) అమలు చేస్తూ ఉన్నది. యు జీ సీ గుర్తించిన ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి ఈ పథకం కింద పీజీ కోర్స్ లలో ఉత్తీర్ణులైన ఏ గిరిజన విద్యార్థి అయినా ఫెలోషిప్ పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు.